## క్లుప్తంగా

### గ్రంథాలయానికి పోటీ పుస్తకాల అందజేత



పోటీ పుస్తకాలను అందజేస్తున్న రవి

జి.సిగడాం: గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ దేవాలయంగా భావించినప్పుడే మరింత అభివృద్ధి చెందుతుందని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి వెంకటేష్ అన్నారు. మండలంలోని వెంకయ్యపేట గ్రామానికి చెందిన సబ్ రిజిస్ట్రార్ కాయల రవి పలు రకాల పోటీ పరీక్షల పుస్తకాలను సోమవారం గ్రంథాలయానికి అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులు పోటీ పరీక్షల పుస్తకాలను వినియోగించుకోవాలన్నారు. గ్రంథాలయాభివృద్ధికి గ్రామస్తులు, యువత, ఉద్యోగస్తులు, విశ్రాంత ఉద్యోగస్తులు సహకరించాలని కోరారు.

### స్టూడెంట్ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జి.సిగడాం: విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ అన్నారు. మండలంలోని కొత్త పెంట యూపీ పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన స్టూడెంట్ కిట్లును సోమవారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసినప్పుడు మంచి ఫలితాలు సాధించగలమన్నారు. సర్పంచ్ పున్నాన సోనియా, ఎంపీటీసీ శ్రీలత, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 6 నుంచి రథ యాత్ర



విగ్రహాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని మురపాక గ్రామంలోని ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రథాయాత్రకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న విగ్రహాలను శుభ్రం చేసి అలంకరిస్తున్నారు. ఈ ఏడాదికూడా రథ యాత్ర సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులంతా సిద్ధమవుతున్నారు.

### పాఠశాల నిర్వహణపై శిక్షణ




శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: హెచ్‌ఎంలు పాఠశాలను సమర్థవంతంగా నడిపించాలని సమగ్ర శిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి జి.లక్ష్మీనారాయణ అన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు, జి.సిగడాం,ఆమదలవలస, పొందూరు ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు ఐదు రోజులపాటు నిర్వహించే స్కూల్ అడ్మినిస్ట్రేషన్ లీడర్ షిప్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. విద్యార్థి కేంద్ర బింధువుగా విద్య కొనసాగాలన్నారు. పాఠశాల పాలన నిర్వహణ, మెరుగైన విద్య అందించాలన్నారు. ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమన్నారు. విద్యలో వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలన్నారు. కోర్సు కో ఆర్డినేటర్ కె.పున్నయ్య, ఏపీఓ నలినీకాంతం పాల్గొన్నారు.

### ప్రారంభమైన సహస్రనామ పారాయణ



లలితా పారాయణ చేస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక మొండేటివీధిలో ఉన్న లలితా సహిత శివకామేశ్వరస్వామి ఆలయంలో కోటి లలితాసహస్రనామ పారాయణలు సోమవారం ప్రారంభమయ్యాయి. షిర్డీ సాయి సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక పూజ, మండపారాధన, లలితా సహస్ర నామ కుంకుమార్చనలు, పారాయణ జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రక్తదాతలే..ప్రాణదాతలు



శ్రీకాకుళం అర్బన్: డాక్టర్లను సన్మానిస్తున్న వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: రక్తదాతలే ప్రాణదాతలని ప్రముఖ వైద్యులు, సింధూర ఆస్పత్రి అధినేత పి.బి.కామేశ్వరరావు అన్నారు. ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి రక్తం ఎంతో అవసరమన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ.. రక్తం కొరత కారణంగా ఎంతో మంది మృత్యువాత పడుతున్నారన్నారు. అందరూ రక్తదానం చేయాలని కోరారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, సెక్రటరీ పైడి సింధూర, ట్రెజరర్ జోగి భారతి, జోన్ చైర్మన్, డాక్టర్ బాడాన దేవభూషణరావు, పూర్వపు సెక్రటరీ టిక్కం రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు విశ్వేశ్వరరావు, పొడుగు చరణ్, ఈశ్వరరావు, గుత్తు చిన్నారావు, శివతేజ, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, కామేష్ పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: కేక్ కట్‌చేస్తున్న జెమ్స్ సిబ్బంది



శ్రీకాకుళం అర్బన్: రక్తదానం చేస్తున్న దృశ్యం

**వైద్యులు అంకిత భావంతో సేవలు అందించాలి**

శ్రీకాకుళం అర్బన్: వైద్యులు అంకితభావంతో పనిచేయాలని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ పూర్వ గవర్నర్లు జి.ఇందిరా ప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, పి.జి.గుప్తా అన్నారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టర్డ్ అకౌంటెంట్ దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రత్న అవార్డు గ్రహీత, మాజీ ముఖ్యమంత్రి, సామాజిక సేవకులు డాక్టర్ బి.పి.రావ్ స్మారకార్థం ఏటా జూలై ఒకటో తేదీన డాక్టర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీ అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగరానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ కె.పాండురంగారావు, డాక్టర్ మధు విలేఖరి, డాక్టర్ వండాన సిమ్మన్న, డాక్టర్ వి.మన్మథరావు, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లు బరాటం శ్రీరామ్‌మూర్తి, ఐ.కె.రావులను సత్కరించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.జోగినాయుడు, బి.దేవీప్రసాద్, గోలీ ఉమామహేశ్వరరావు, ఎం.మల్లిబాబు, సింహాద్రి వేణుగోపాల్, గేదెల లక్ష్మి, గోలీ సంతోష్, బొడ్డేపల్లి ప్రసాదరావు, వాసంతి, రామబాయి, పట్నాన రామారావు, జి.వాసుదేవరావు, గురు ఆనందరావు, జామి రాధాకృష్ణ, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**జెమ్స్‌లో వైద్యుల దినోత్సవం**

శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో వైద్యుల దినోత్సవాన్ని సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్‌చేసి వైద్యులు, వైద్య విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీలలిత, సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌రెడ్డి, అడిషినల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసులు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ హేమంత్ పాల్గొన్నారు.

**వైద్యులు ప్రాణదాతలు**

శ్రీకాకుళం కల్చరల్: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ.. వైద్యులు ప్రాణదాతలని అన్నారు. డాక్టర్ బిపిన్ చంద్ర రాయ్ స్మారకార్థం జూలై ఒకటో తేదీన భారత దేశం జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, చార్టెటెడ్ అకౌంటెంట్‌లను ఘనంగా సత్కరించారు. ముందుగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు కొంచాడ సోమేశ్వరరావు, కెల్ల చిన్నబాబు, లక్ష్మీ నరసింహం, సనపల చంద్రోఖర్, లక్ష్మణరావు, సహజ, ప్రేమ్, నికీత, కె.ప్రసన్నలక్ష్మి, పి.రామకృష్ణ, కె.లక్ష్మణమూర్తి, జి.ఆర్.శ్రీకాంత్, ప్రముఖ సీఏ కె.దుర్గాశ్రీనివాస్, పి.వైకుంఠరావు, వి.ఎం.రావు, వి.చరణ్, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్, కె.కల్యాణ్ చక్రవర్తి, చిన్మయరావు, సాయి, రమణ ఉన్నారు.

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..**

శ్రీకాకుళం అర్బన్: వైద్యో నారాయణో హరి అని, వైద్యుడు దేవునితో సమానమని రోటరీక్లబ్ ప్రతినిధులు అన్నారు. డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంట్స్ డే సందర్భంగా శ్రీకాకుళంలోని రోటరీక్లబ్ కార్యాలయంలో పలువురు డాక్టర్‌లను, సీఏలను రోటరీక్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, కింతలి నాగేశ్వరరావు, రోటరీక్లబ్ ప్రతినిధులు మండా నాగేశ్వరరావు, వరదా కొండబాబు, కోరాడ వైకుంఠరావు, కోరాడ హరగోపాల్, కె.శోభారామకృష్ణ, కె.సుజాత ఉన్నారు.



శ్రీకాకుళం కల్చరల్: వైద్యులను సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు



శ్రీకాకుళం అర్బన్: వైద్యులు, సీఏలను సన్మానిస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



మాట్లాడుతున్న విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

● విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

జి.సిగడాం: గ్రామస్థాయిలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు అన్ని విధాలా అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడొద్దని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. మండలంలోని సంతవురిటి గ్రామంలో ఓ శుభ కార్యక్రమానికి సోమవారం హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలన్నారు. రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి తలే రాజేష్, పాలవలస శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, జెడ్పీటీసీ కాయల రమణ, సర్పంచ్‌లు వడిశ మహేశ్వరరావు, చిత్తిరి మోహన్, బత్తుల వెంకటకృష్ణారావు, పున్నాన సోనియా, అరుణోద విద్యా సంస్థల డైరెక్టర్ గర్లంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ● పింఛన్ల పంపిణీ



రణస్థలం: తెప్పలవలసలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఆర్డీఓ రంగయ్య

ఎచ్చెర్ల: లావేరు గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఎంపీడీఓ కొండలరావు, తహసీల్దార్ ఆదిలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలోని 11,392 మంది పింఛన్ దారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఆర్డీఓ సి.హెచ్.రంగయ్య, తహసీల్దార్ ఎల్.రామారావు, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి పింఛన్లు అందజేశారు. తొలిరోజు 95 శాతం పింఛన్ల పంపిణీ జరిగింది. పలుచోట్ల సర్వర్ మొరాయింపుతో సచివాలయ ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు.



శ్రీకాకుళం రూరల్: పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

జి.సిగడాం: మండలంలోని నడిమివలస, జి.సిగడాం, పాలఖండ్యాం గ్రామాల్లో చేపట్టిన పింఛన్ల పంపిణీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాల్గొన్నారు. సర్పంచ్‌లు ముద్దాడ ఈశ్వరమ్మ, ధారబోయిన రెయమ్మ, కామోజుల అరుద్ర, పలిశెట్టి సూర్యనారాయణ. సాకేటి నాగరాజు, మాజీ ఎంపీపీ బాలబొమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో సోమవారం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొదటిసారి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఎచ్చెర్ల, గిన్నివానిపేట గ్రామాల్లో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో పాల్గొ న్నారు. చాలా గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలకు ఆహ్వానించ లేదు. దీంతో ముద్దాడ సర్పంచ్ శంకర్‌తోపాటు పలువురు ఎంపీడీఓ రమాదేవికి ఫిర్యాదు చేశారు. సర్పంచ్, ఎంపీటీలకు సమాచారం లేకుండా టీడీపీ నాయకులు పింఛన్లు పంపిణీ చేపట్టడాన్ని వీరు తప్పుబట్టారు.



ఎచ్చెర్ల: లావేరులో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

**పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే శంకర్**

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కళ్లేపల్లి గ్రామంలో సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. నాయకులు మూకళ్ల శ్రీనివాస్, జయానంద్, సచివాలయ సిబ్బందిప పాల్గొన్నారు. అలాగే పాత్రునివలస, పెదపాడు గ్రామాల్లో మండల లెవల్ అధికారి ఎన్.క్రిష్ణ చేతులు మీదుగా పింఛన్లను అందజేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గార: పింఛన్లను అందజేస్తున్న ఉద్యోగులు

**పింఛన్ల పంపిణీ పరిశీలన**

గార: మండలంలో చేపట్టిన పింఛన్ల పంపిణీ ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సహకారంతో 25 పంచాయతీల్లో 97 శాతం మేర పింఛనుదారులకు నగదు పంపిణీ జరిగింది. మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీహెచ్‌కేవీ ప్రసాద్, ఎంపీడీవో బి.కల్యాణి పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: పెదపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది

# కళలను ఆదరించాలి

శ్రీకాకుళం కల్చరల్: కళలను ప్రతిఒక్కరూ ఆదరించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక బాపూజీ కళామందిర్‌లో ఘంటసాల, బాలు, జి.ఆనంద్(జీబీఏ) స్వరమాధురి వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని బాలు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం గాయకులను సత్కరించారు. కళామందిర్‌లో ఆనంద్ విగ్రహం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, నిక్కు అప్పన్న, పులఖండం శ్రీనివాసరావు, బలివాడ మల్లేశ్వరరావు, కె.దుర్గాశ్రీనివాస్, వైకుంఠరావు, కె.ఎల్.ఎన్.మూర్తి, ఎం.వి.కామేశ్వరరావు, శ్రీనివాసరావు, డాక్టర్ సంపత్‌కుమార్, సురంగి మోహనరావు పాల్గొన్నారు.



ఘంటసాల విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**అలరించిన స్వరమాధురి**

జి.బి.ఎ. స్వరమాధురి ఆధ్వర్యంలో బండారు చిట్టిబాబు, బండారు రమణమూర్తి సంగీత సారథ్యంలో గాయకులు మూర్తి, నిక్కు అప్పన్న, కల్యాణం రామ్మోహన్‌రావు, నివాస్, మంగవేణి, సతీష్, రాజమహంతి రాజమోహన్‌లు చక్కనైన సినీ గీతాలను ఆలపించారు.

# పరామర్శ..

రణస్థలం: మండలంలోని జే.ఆర్.పురం, కొండములగాం, రణస్థలం పంచాయతీల్లో గల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. జే.ఆర్.పురం పంచాయతీలో కుప్ప రమణ సోదరుడు సత్తి, ఉంగరాడ కేశవ తండ్రి ఆదినారాయణ ఇటీవల మృతి చెందారు. బండిపాలెంలో వాళ్లె సూర్యనారాయణ భార్య లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయా కుటుంబాలను కిరణ్‌కుమార్ పరామర్శించి సంతాపం తెలిపారు. కొండములగాంలో బైరెడ్డి స్వామినాయుడు తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించి వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు గొర్లె అప్పలనాయుడు, దన్నాన సీతారాం, డి.రామారావు, పచ్చిగుళ్ల సాయిరాం, చందక రమణ తదితరులు ఉన్నారు.



సోమినాయుడు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

# కొత్తచట్టాలపై అవగాహన ఉండాలి



విద్యార్థులు, ప్రజలతో మాట్లాడుతున్న సీఐ ఉమామహేశ్వరరావు

శ్రీకాకుళం క్రైమ్: దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కొత్తచట్టాలపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ గుండుమోను ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం నగర ప్రజలు, విద్యార్థులతో ప్రత్యేకంగా అవగాహనా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఈఏ)ల స్థానే కొత్తగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా అధినయం రూపొందాయన్నారు.

# వృద్ధురాలి తలకు గాయాలు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని అరసవల్లి మామిడితోట కూడలి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు గాయపడింది. ట్రాఫిక్ ఎస్ఐ మెట్ట సుధాకర్ తెలిపిన వివరాల మేరకు.. ఎచ్చెర్ల మండలం మాలముద్దాడ గ్రామానికి చెందిన యలపాడ ఆదిలక్ష్మి (76), ఆమె కుమారుడు సీతారాంతో కలిసి ద్విచక్రవాహనంపై సిద్ధిపేట వెళ్తున్నారు.

అరసవల్లి మామిడితోట కూడలికి వచ్చేసరికి వెనుకగా వచ్చిన గుర్తుతెలియని ఆటో ఢీకొట్టడంతో ఆదిలక్ష్మి రోడ్డుపై పడి తలకు రక్తగాయమైంది. వెంటనే రిమ్స్‌కు వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారిలోని సర్వీస్ రోడ్డుపై కుశాలపురం పంచాయతీ పరిధి నవభారత్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పొట్నూరు వెంకటరావు గాయపడ్డారు. సర్వీస్ రోడ్డు నుంచి ఫరీదుపేట వైపు టీవీఎస్ ఎక్స్ఎల్‌పై వెళ్తుండగా.. వెనుక నుంచి బైక్‌పై వస్తున్న ఇదే గ్రామానికి చెందిన శంకర్ వెనుక నుంచి ఢీకొట్టారు. ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. వెంకటరావు కాలికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడుని 108 వాహనంలో శ్రీకాకుళం ఆస్పత్రిలో చేర్పించారు.

### డీఎస్ మృతికి సంతాపం

శ్రీకాకుళం అర్బన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) మృతిపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి సంతాపం తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డీఎస్ ఎంతోకృషి చేశారని గుర్తు చేశారు.

### సింగుపురంలో విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురం ఎంపీయూపీ స్కూల్లో సోమవారం 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించారు. ప్రతివిద్యార్థి చదువుకోవాలని, ఇంటివద్ద ఖాళీగా ఉండరాదని నినాదాలు చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంఈవో ఎస్.క్రిష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉమారుద్రునికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని నాగావళి నదీ తీరాన వెంచేసిన ఉమారుద్రకోటేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం సందర్భంగా విశేష పూజలు చేశారు.

అర్చకులు ఆరవెల్లి శ్రీరామూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో స్వామివారి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పూజలు, విశేష హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులతో ఆలయం కళకళ లాడింది.



### భవన నిర్మాణం పూర్తిచేయాలి

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు గ్రామ పంచాయతీలోని కాపుపేటలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీటీసీ మాడుగుల జగదీశ్వరరావు కోరారు. శ్రీకాకుళం పట్టణం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన మీ కోసం ప్రజా ఫిర్యాదు నమోదు, పరిష్కార వేదికలో సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబుతో కలిసి వినతిపత్రం అందజేశారు. నాడు-నేడు కింద మంజూరైన అంగన్‌వాడీ భవనం అసంపూర్తిగా నిలిచిపోయిందని, చిన్నారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని నిధులు మంజూరు చేసి, భవనం పూర్తికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.